క్లుప్తంగా

నియామకం



నెక్కొండ : సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం యూత్ మండల అధ్యక్షుడిగా అప్పల్‌రావుపేట గ్రామానికి చెందిన ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్‌ను నియమించామని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కక్కెర్ల నాగయ్య తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం ప్రవీణ్‌గౌడ్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంఘం అభివృద్ధిలో యువతకు అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఎలికట్టే శ్రీనివాస్, సలహాదారుడు కదురు సాంబయ్య, కక్కెర్ల అనిల్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు పలుసం రాజేందర్, నాయకులు కక్కెర్ల యాకయ్య, తాళ్లపెల్లి భాస్కర్, కక్కెర్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

ఖానాపురం : మండల డిప్యూటీ తహసీల్దార్‌గా రాజారేణుక మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వర్తించిన డీటీ సృజన్‌కుమార్‌కు తహసీల్దార్‌గా పదోన్నతి పొంది వాజేడుకు బదిలీ అయ్యారు. దీంతో ఖానాపురం డీటీగా నర్సంపేట ఆర్డీఓ ఆఫీస్‌లో పని చేస్తున్న రాజారేణుక బదిలీ వచ్చారు.

మొక్కలు నాటిన ఎన్‌సీసీ కేడెట్లు



వర్ధన్నపేట : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఎన్‌సీసీ కేడెట్లు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, సర్పంచ్ ఆరెల్లి స్రవంతి, ఎంపీటీసీ రజిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రక్తదాతకు ప్రశంసపత్రం



గీసుకొండ : మండలంలోని ఎలుకుర్తిహవేలికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకుడు ఐలోని అభిషేక్ ఇప్పటి వరకు 25 సార్లు రక్తదానం చేసి పలువురికి ప్రాణదాతగా నిలిచారు. మంగళవారం హనుమకొండలోని రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అభిషేక్‌కు ప్రశంస పత్రం అందించి శాలువాతో సన్మానించారు.

కాంగ్రెస్ పార్టీలో వార్డు సభ్యురాలి చేరిక



ఖానాపురం : మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ 6వ వార్డు సభ్యురాలు నీరటి మణెమ్మయాకయ్య బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సంద్భరంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు వెంకటప్రసాదరావు, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శాఖమూరి ముఖేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ముస్తఫా, లాల్ సాబ్, వార్డు సభ్యుడు కందుల సాంబయ్య, వల్లె రవి పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకంపై సర్వే



శాయంపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంపై 22మంది పంచాయతీ కార్యదర్శులు, 10మంది వీఆర్‌ఏలు సంయుక్తంగా మంగళవారం మండలంలోని 11గ్రామాల్లో సర్వే చేపట్టారు. గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న వారి ఇంటి వద్దకు వెళ్లి సర్వే చేపట్టారు. మండలంలోని 24 గ్రామాల నుంచి 4,234 గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు వచ్చాయి. మండలానికి 350 మంజూరు కావడంతో అధికారులు అసలే ఇళ్లు లేని వారిని గుర్తించేందుకు సర్వే చేపడుతున్నారు. అధికారులు జారీ చేసిన ఫార్మాట్ ప్రకారం గ్రామ నివాసి అయి ఉండాలని, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారిని ఇంటి నిర్మాణం కోసం స్థలం ఉండి ఇల్లు లేని వారికి గుర్తించేందుకు సర్వే చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. గృహలక్ష్మి సర్వేను మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్, ఎంపీడీవో కృష్ణమూర్తి సందర్శించి పర్యవేక్షించారు.



వర్ధన్నపేట: జెండా ఆవిష్కరిస్తున్న వరదరాజేశ్వర్‌రావు, నాగరాజు



నల్లబెల్లి: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సునీత



ఖానాపురం: జెండావిష్కరిస్తున్న తహసీల్దార్ కిరణ్‌కుమార్



పర్వతగిరి: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ లూనావత్ కమల

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

పంద్రాగస్టు వేడుకలను పురస్కరించుకుని మంగళవారం జిల్లావ్యాప్తంగా వాడ వాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



నర్సంపేట: ముస్సిపల్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న చైర్‌పర్సన్ గుంటి రజనికిషన్



నర్సంపేట: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తదితరులు



నెక్కొండ: పీఏసీఎస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ మారం రాము



చెన్నారావుపేట: పీహెచ్‌సీలో ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది



నల్లబెల్లి: గౌరవ వందనం చేస్తున్న తహసీల్దార్



నల్లబెల్లి : వివిధ వేషధారణలో చిన్నారులు



వర్ధన్నపేట: ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ సురేష్‌కుమార్



ఖానాపురం: మండల పరిషత్‌లో జెండాకు వందనం చేస్తున్న ప్రజా ప్రతినిధులు,అధికారులు



గీసుకొండ: ధర్మారంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న కార్పొరేటర్ మనీషాశివకుమార్



వర్ధన్నపేట: ఎంపీడీఓ కార్యాలయంలో అన్నమనేని అప్పారావు



నర్సంపేట రూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కళావతి



దుగ్గొండి: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కాట్ల కోమల, అధికారులు



రాయపర్తి: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు



జాతీయ నాయకుల వేషధారణలో ప్రదర్శన ఇస్తున్న లహరి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు



రాయపర్తి: మండల పరిషత్‌లో జెండాకు వందనం చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



సంగెంలో తహసీల్దార్ రాజ్‌కుమార్



సంగెం: జెండావిష్కరణ చేస్తున్న ఎంపీపీ కళావతి



నెక్కొండ: పోలీస్ స్టేషన్‌లో ఎస్సై జానీపాషా



గీసుకొండ: జెండావిష్కరిస్తున్న ఎంపీపీ భీమగాని సౌజన్య



నల్లబెల్లి: జెండాకు వందనం చేస్తున్న ఎస్సై నగేష్



చెన్నారావుపేట: జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచ్ పావని



పర్వతగిరి పోలీస్‌స్టేషన్‌లో సీఐ శ్రీనివాస్



పర్వతగిరిలో తహసీల్దార్ వెంకటస్వామి



నర్సంపేట: బీజేపీ ఆఫీస్‌లో రేవూరి ప్రకాశ్‌రెడ్డి



రాయపర్తి: మండలకేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద జెండాకు వందనంలో నాయకులు



దుగ్గొండి: పోలీస్‌స్టేషన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సీఐ పూల్యాల కిషన్



వర్ధన్నపేట: మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోత్ అరుణ



చెన్నారావుపేట: కస్తూర్బాలో జెండాకు సెల్యూట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు



సంగెం: జెండావిష్కరణ చేస్తున్న సర్పంచ్ బాబు

ప్రజా సంక్షేమమే ధ్యేయం

ఖానాపురం : తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన బీఎస్పీ, బీజేపీలతో పాటు పలు పార్టీలకు చెందిన 20 మంది బీఆర్‌ఎస్‌లో మంగళవారం చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధిలో పరుగులు పెడుతోందన్నారు. కోట్లాది రూపాయల నిధులను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మంజూరు చేయించి బంగారు బాటలు వేస్తున్నాడన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ బత్తిని స్వప్న, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య, సర్పంచ్ ప్రవీణ్‌కుమార్, పసునూరి వెంకటేశ్వర్లు, నాగార్జున్‌రెడ్డి, సుధాకర్, మౌశాన, పాష, తదితరులు పాల్గొన్నారు.



కండువా కప్పుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీలు

సన్మానం



సంగెం : మండలంలోని వంజరపల్లికి చెందిన పొన్నాల గోవర్ధన్ ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో ఎస్సైగా ఎంపికయ్యాడు. మంగళవారం సర్పంచ్ పెంతల స్రవంతి ఆధ్వర్యంలో లక్కమారికాపు సంక్షేమ సంఘం జిల్లా, గ్రామ కమిటీ సభ్యులు గోవర్ధన్‌ను పూలమాలలు, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎడాకుల మల్లారెడ్డి మాట్లాడుతూ గోవర్ధన్‌ను స్ఫూర్తిగా తీసుకుని యువత ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని సూచించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కూస రవీందర్, కోశాధికారి గోనే మల్లారెడ్డి, యూత్ అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తం, మండల అధ్యక్షుడు కద్దూరి సంపత్, కొనకటి ప్రశాంత్, పెంతల రాజ్‌కుమార్, గూడ కుమారస్వామి, కొనకటి మొగిలి, కూస సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఐఐటీ విద్యార్థులకు..

చెన్నారావుపేట : ఐఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులు భూక్యా బాలాజీ, అండెం రితీష్‌రెడ్డి, జాటోత్ వినీత్, భూపతి భరత్‌ని సిద్దార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి మంగళవారం పాఠశాల ఆవరణలో సన్మానించారు. అనంతరం ఒక్కొక్కరికి రూ. 5 వేల ఆర్థిక ప్రోత్సాహం అందించి అభినందించారు. హెచ్‌ఎం కర్ణాకర్‌రెడ్డి, జక్కుల జగదీశ్వర్, మేడి రమేష్, బొనగాల రమేష్, కొండపర్తి కృష్ణమోహన్, వల్ల వేణు, వైనాల రాజు, కందిక నవీన్, గణేష్, వీరాచారి ఉన్నారు.

డాక్టర్ జన్ను భిక్షపతికి..

వర్ధన్నపేట : మండలంలోని చెన్నారం గ్రామానికి చెందిన డాక్టర్ జన్ను భిక్షపతి ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా పొందాడు. కాగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా భిక్షపతిని ఎంపీపీ అన్నమనేని అప్పారావు, సర్పంచ్ పొను గోటి భాస్కర్‌రావు, బర్ల జీవన్‌బాబు, రాజు, ప్రవీణ్ శాలువా, పూలమాలతో సన్మానించారు.

గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తాకు..

నల్లబెల్లి : నల్లబెల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలల శాశ్వత దాత గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా ఇటీవల జిల్లా ఉత్తమ దాతగా అవార్డు అందుకున్నారు. కాగా, గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం శ్రీనివాస్ గుప్తా దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సునీత మాట్లాడుతూ శ్రీనివాస్ గుప్తా సేవలను కొనియడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కూచన ప్రకాశ్, పద్మ, నజీమా బేగం, ధర్మేందర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మిరప సాగు రైతులు జాగ్రత్త..

ఏపుగా పెరిగిన మిరప నారు

మిరప నారు నాటుతున్న కూలీలు

- నస్యరక్షణ చర్యలు పాటిస్తే అధిక లాభాలు
- నారు నాటే సమయంలో జాగ్రత్తలతో సమస్యలు దూరం

సీతాలం మాలతి, కేవీకే కోఆర్డినేటర్

దుగ్గొండి : గతేడాది మిరప పంటకు మార్కెట్‌లో మంచి డిమాండ్ లభించడంతో ఈసారి రైతులు పెద్ద ఎత్తున మిరప పంట సాగుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా మిరప నారు నాటే కార్యక్రమం రెండు రోజులుగా ప్రారంభమైంది. కొన్నిచోట్ల దుక్కులు తయారు చేసుకుంటున్నారు. మిరప నారు నాటే సమయంలో కొన్ని జాగ్రత్తలు పాటిస్తే పంట తొలిదశలో సమస్యలు తక్కువగా ఉండి పంట ఏపుగా పెరుగుతుందని కేవీకే మల్యాల కోఆర్డినేటర్ డాక్టర్ సీతాలం మాలతి అన్నారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆమె వివరించారు.

- ఆరోగ్యంగా, దృఢమైన నారు ఎంచుకోవాలి.
- ఎంచుకున్న నారులో ఎలాంటి చీడపీడలు గాని నిమటోడ్స్‌గాని లేకుండా చూసుకోవాలి.
- మిరపనాటు వేసుకోవడానికి ముందు 20 లీటర్ల నీటికి 400 గ్రాముల అజోస్పైరిల్లమ్, 400 గ్రాముల పాస్ఫో బ్యాక్టీరియాను కలిపి నారును 10 నుంచి 20 నిమిషాల పాటు నీటిలో ముంచి నాటుకోవాలి. లేదా లీటరు నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్, ఇమిడాక్లోప్రిడ్ లీటరు నీటికి 2 మిల్లీలీటర్లు కలిపి మిరప నారును నీటిలో 20 నిమిషాల పాటు వేర్లు మొత్తం మునిగేలా ఉంచి నాటుకోవాలి.
- భూసార పరీక్షల ఆధారంగా ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువు వేయాలి. పచ్చిరొట్ట పైరు వేసిన రైతులు దాన్ని భూమిలో కలియ దున్ని పూర్తిగా మగ్గిన తర్వాతనే మిరప నారు నాటుకోవాలి.
- ఆఖరి దుక్కిలో తప్పనిసరిగా ఎకరాకు 20 కిలోల వేపపిండి వేసుకోవాలి.
- గట్ల వెంబడి కలుపు లేకుండా చూసుకుని ఎర పంటలుగా ఆముదం, బంతి మొక్కలు నాటుకోవడం ఉత్తమం.
- జింక్‌లోపం ఉన్న భూములలో ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్ భూమిలోనే వేయాలి.
- భాస్వరం మొత్తాన్ని సింగిల్ సూపర్ పాస్ఫేట్ రూపంలో భూమి లోనే ఆఖరి దుక్కిలో వేసుకోవాలి.
- నీటి వసతి కింద సాగుచేసే రైతులు 120:24:48 కిలోల నత్రజని, భాస్వరం, పోటాష్ ఎరువులను ఎకరం భూమిలో వేయాలి.
- నత్రజని ఎరువును పంట పూర్తి కాలంలో 5 దఫాలుగా వేసుకోవాలి.
- మిరప అధిక తేమ, బెట్టను తట్టుకోలేదు. తగినంత నీటిని ఎక్కువ సార్లు ఇవ్వాలి.

కాంగ్రెస్ నాయకులపై ఫిర్యాదు

ఖానాపురం : మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన జెండా గద్దెపై జాతీయ జెండాను ఎగురవేసి అవమానించారని ఆరోపిస్తూ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ఎస్సై మాధవ్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.